క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ఏర్ర బెల్లి 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి త్రిపురారం మండలంలోని కామరెడ్డి గూడెం 33 కేవీ ఫిడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని త్రిపురారం విద్యుత్ ఏఈ బాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పరిధిలో విద్యుత్ లైన్‌కు ఆనుకొని ఉన్న చెట్లతో పాటు మరమ్మతుల కారణంగా కామారెడ్డి గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వాణిజ్య, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు.

బీమా చెక్కు అందజేత

పెద్దఅడిశర్లపల్లి : బండతిమ్మాపురం గ్రామానికి చెందిన బోదాసు అలివేలు అనారోగ్యంతో మృతి చెందింది. అంగడిపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పీఎంజేజేవీవై ఇన్సూరెన్స్ పాలసీ చేయడంతో ఆమె పేరు మీద మంజూరైన రూ.2లక్షల చెక్కును శుక్రవారం బ్యాంక్ మేనేజర్ షేక్ షమీమ్ మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. సైబర్ బారిన పడ్డవారు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఆనంద్, మనోజ్, కృష్ణ, మల్లిఖార్జున్ ఉన్నారు.

అంబేడ్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

చింతపల్లి : అంబేడ్కర్ సంఘం చింతపల్లి మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడిగా చింతపల్లి గ్రామానికి చెందిన ఎర్ర వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా వింజమూరు గ్రామానికి చెందిన ఆరెకంటి యాదగిరి, తిరుమలాపురం గ్రామానికి చెందిన శెట్టిపల్లి రవీందర్, కార్యదర్శిగా రాజు, సాంస్కృతిక అధ్యక్షునిగా జగన్, విజయ్ కుమార్ ,శ్రీను, చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గాలివానకు నేలకొరిగిన మొక్క జొన్న


నేలకొరిగిన మొక్కజొన్న పంట

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని ఘనిపల్లి గ్రామంలో గురువారం రాత్రి ఈదురుగాలుతో కూడిన వర్షానికి మొక్కజొన్న పంట నేలపాలైంది. దీంతో రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు!



పారిశ్రామిక వాడలో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు

- పారిశ్రామిక వాడలో రహదారులు కబ్జా
- 60ఫీట్ల రహదారి 30 ఫీట్ల వరకు ఆక్రమణ
- ఇబ్బందులు పడుతున్న భారీ వాహనదారులు

మిర్యాలగూడ : పారిశ్రామిక వాడ విశాలమైన 60 అడుగుల రహదారి.. భారీ వాహనాలు తిరిగేందుకు వస్తు సామగ్రి రవాణాకు అనుకూలంగా ఉండేలా లేఅవుట్ రూపొందించి రహదారులు నిర్మించగా కొందరు పరిశ్రమల యజమానులు రహదారులు ఆక్రమించి దుకాణాలు, గదులు నిర్మిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలో 30ఏళ్ల క్రితం పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుచేశారు. అన్ని రకాల హంగులు ఉండేలా సువిశాలమైన రహదారులు షెడ్లు నిర్మాణం జరిపి వ్యాపారులకు అప్పగించారు. కొందరు కొనుగోలు చేయగా మరికొందరు అద్దెకు తీసుకొని తమదైన శైలిలో పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఆ తరువాత కాలంలో సిమెంట్ రహదారులు, విద్యుత్ ఇతర సౌకర్యాలు కల్పించారు. దీంతో రైస్ మిల్లులు, బ్రెడ్ ఫ్యాక్టరీ, బ్యాటరీల పరిశ్రమ, ఆక్సిజన్ సిలిండర్ల పరిశ్రమ, టైర్ల పరిశ్రమ, బయో ఉత్పత్తుల పరిశ్రమలు, సిమెంట్ చిన్న పరిశ్రమలు, పైపుల పరిశ్రమలు ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా పరిశ్రమల ముందు సెట్ బ్యాక్ కోసం వదిలేసిన స్థలంలో కొందరు దుకాణాలు, గదులు నిర్మాణం చేపడుతున్నారు. తమ పరిశ్రమల్లో పనిచేసే కూలీలకు వసతి కోసం గదులు నిర్మించడంతో పాటుగా ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దీంతో గతంలో ఉన్న రహదారులు 30అడుగులకు తగ్గిపోతుండగా భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇతర పరిశ్రమల వారు తమ రవాణాకు ఆటంకం కలుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతి లేకుండా నిర్మాణాలను నిలిపివేయాలని పారిశ్రామిక వాడ పరిశ్రమల నిర్వాహకులు కోరుతున్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

- ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. పులిజాల మానస ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ డానియల్, తహసీల్దార్, సంతోష కిరణ్, డీఈలు నాగేశ్వర్, లింగారెడ్డి, నాయకులు ఆలంపల్లి నర్సింహ, బిక్కు నాయక్, హరికృష్ణ పాల్గొన్నారు.


సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

పెద్దఅడిశర్లపల్లి : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ. ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రమణారెడ్డి, ఎంఈఓ వెంకటయ్య, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎస్ఓ శకుంతల, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన వీహెచ్‌పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 19న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జి.సైదులు, వెంకటాచారి, ఇందిరాచారి, శేషగిరి, కిషన్‌లాల్, అంజయ్య, పాల్గొన్నారు.

చెస్‌లో వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయం

మిర్యాలగూడ : చదరంగంలో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును గుండా కార్తికేయ సాధించడం అభినందనీయమని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని డైమండ్ చెస్ అకాడమీ కార్యాలయంలో మాస్టర్ కార్తికేయను ఆయన అభినందించి నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను అందజేసి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నారా దేవాన్ష్ 11నివిుషాల 59సెకండ్ల సమయాన్ని బ్రేక్ చేస్తూ కేవలం 9నిమిషాల 41సెకండ్లలోనే మిర్యాలగూడ పట్టణానికి చెందిన కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డ్ నెలకొల్పడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, కోచ్ మాశెట్టి దివ్యశ్రీను, తల్లిదండ్రులు మహేష్, చంద్రకళను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల తహసీల్దార్ జవహర్‌లాల్, డైమండ్ నేత్రనిధి వ్యవస్థాపకులు మాశెట్టి శ్రీనివాస్, మాశెట్టి గీత, జర్నలిస్టులు ఖాజా హమీదొద్దిన్, ఎండి.అస్లాం, వెంకన్న, నాగయ్య, నాజీమ్, ప్రసాద్, మంద సైదులు, నరేందర్‌రెడ్డి, అశోక్, రమేష్, వెంకట్, మహేష్, జయరాజ్, మనోజ్, నాగేందర్, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.


కార్తికేయకు నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను అందిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

అకాల వర్షంతో ఉద్యానవన పంటకు నష్టం


పిట్టల గూడెంలో నెలకొరిగిన బొప్పాయి పంటను పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖాధికారి మురళి

గుర్రంపోడు : మండలంలో గురువారం కురిసిన గాలివానకు వరి పంటతోపాటు ఉద్యానపంటలకు తీవ్ర నష్టం జరిగింది. కోతకు రాని వరి నేలకు ఒరగటంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం వదర పాలైంది. శుక్రవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు కొప్పోలు, పిట్టలగూడెం, బ్రహ్మణగూడెం, కోనాయిగూడెం, జిన్నాయిచింత తదితర గ్రామాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ప్రధానంగా మండలంలో పండ్లతోటలు, కూరగాయ పంటలకు, పుచ్చ పంటకు నష్టం వాటిల్లిందని తెలిపారు. పిట్టలగూడెం గ్రామంలో కూరగాయపంటలతోపాటు బొప్పాయి పంటకు నష్టం వాటిల్లినట్లు హెచ్ఓ మురళి తెలిపారు. తీగ జాతి కూరగాయపంటలు దెబ్బతినడంతోపాటు కాయలపై రంధ్రాలు పడి ప్రస్తుత దిగుబడికి నష్టం వాటిల్లిందని తెలిపారు. రెండు ఎకరాల్లో సార పందిరి వడగండ్లకు దెబ్బతిని రెండు లక్షల పంట నష్టం జరిగిందని రైతు కేసాని అనంతరెడ్డి తెలిపారు. జిన్నాయిచింత గ్రామంలో మారపాక మారయ్యా అనే రైతుకు చెందిన 1500 బొప్పాయి చెట్లు నేలకూలాయి. పది లక్షల నష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయాడు. మండలంలో 20 ఎకరాల్లో ప్రధానంగా ఉద్యానపంటలకు నష్టం జరిగినట్లు నివేదికను అందించామని మండల వ్యవసాయాధికారి మాధవరెడ్డి తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి


పెద్దఅడిశర్లపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్


బోయగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తేర మణిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, సీఈఓ వెంకటటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఏఓ పాండు, పాల్గొన్నారు.

చింతపల్లి : కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి, మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, పాల్గొన్నారు.

నిడమనూరు : నిడమనూరు మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ సత్యం, తహసీల్దార్ జంగాల కృష్ణయ్య ఆదేశించారు. శుక్రవారం ఆ మార్కెట్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. గ్రేడ్-ఏ ధాన్యం రూ.2320, కామన్ వెరైటీలకు రూ.2300లకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెతులకు, హమాలీల కోసం చలివేంద్రాన్ని చైర్మన్ సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజీరెడ్డి ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాబ్లతండా గ్రామం వద్ద పీఏసీఎస్, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వేణుదర్‌రెడ్డి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, నాయకులు ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటి సెక్రెటరి రవీందర్‌రెడ్డి, డీటీసీఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, సీఈఓ తిరుపతిరెడ్డి, వేమన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఆరుగాలం శ్రమించి సాగు చేసి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బోయగూడెం, రాజవరం గ్రామాల్లో కొత్తపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ సరిత డైరెక్టర్లు సత్యం, దేశబాలునాయక్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పేర్వాల గ్రామంలో తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్ శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, నాయకులు రామకృష్ణ, ముత్యాలు, సురేందర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

ధాన్యం వివరాల నమోదులో జాప్యం చేయొద్దు

చింతపల్లి : మిల్లర్లు ధాన్యం వివరాలు నమోదు చేయడంలో జాప్యం చేయొద్దని వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శుక్రవారం చింతపల్లిలో రైస్ మిల్లును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వడ్ల కొనుగోలు ప్రారంభమైనా నేపథ్యంలో మిల్లర్లు ప్రైవేట్‌గా వడ్లు కొన్నా.. కనీస మద్దతు ధరతో ధాన్యం స్వీకరించినా ఎప్పటికప్పుడు నిర్ణీత రిజిస్టర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చేయాలని సూచించారు.

కనీస మద్దతు ధర చట్టం చేయాలి


మిర్యాలగూడ అర్బన్ : జెండా ఆవిష్కరిస్తున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు బావండ్ల పాండు, మల్లు గౌతంరెడ్డి, పరశురాములు, ఊర్మిల, సైదులు, రామ్మూర్తి, రమేష్, మల్లయ్య, పూలమ్మ, గోవర్ధనా పాల్గొన్నారు.

వేములపల్లి : రైతులు పండించిన ప్రతి పంటకూ మద్దతు ధర చట్టం అమలు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొండి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, కోడిరెక్క వెంకటయ్య, వెంకన్న, సైదులు, లక్ష్మమ్మ, సుకన్య, వెంకన్న పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని ధర్నా


డిండి : తహసీల్దార్ ఆంజనేయులకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

డిండి : ఇటీవల కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై పెంచిన ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధర్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిలిండర్‌పై రూ.50 అదనంగా పెంచడంతో మధ్య తరగతి, సామన్య ప్రజలపై భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, కేశవులు, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, హుస్సేన్, చక్రి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, నవీన్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ కేంద్రం ప్రారంభం

మిర్యాలగూడ టౌన్: వాసవి క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ అధ్యక్షుడు మంచుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మజ్జిగ కేంద్రాన్ని ఆర్టీసీ డీఎం రాంమోహన్‌రెడ్డితో కలిసి ఆ క్లబ్ ఐఈసీ ఆఫీసర్ రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ఆఫీసర్ నూనె కిశోర్, రిజినల్ సెక్రటరీ లకుమారపు రమేష్, జోన్ చైర్మన్ రేపాల శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

చింతపల్లి : ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేశ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఆధ్వర్యంలో గురువారం చలో బస్తీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వీధులన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, రమేష్ యాదవ్, మహేష్ ఉన్నారు.

పేదల కోసం పని చేసేది ఎర్ర జెండానే

మిర్యాలగూడ అర్బన్ : పేదల కోసం నిరంతరం పనిచేసేది ఎర్ర జెండానే అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. శుక్రవారం సీపీఎం నాయకులు బిక్షానాయక్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో ఆయన స్థూపం వద్ద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్దర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీచంద్ర, పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

పెద్దవూర : సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను మండలంలోని బాధితులకు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు శుక్రవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, నాయకులు నర్సిరెడ్డి, శ్రీను, నాగిరెడ్డి, హన్మంత రెడ్డి, పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళి

సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలో జ్యోతిబా పూలే చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

\- సాక్షి, నెట్‌వర్క్


చింతపల్లి : జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు


మిర్యాలగూడ : పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్


చింతపల్లి : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మిర్యాలగూడ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


దేవరకొండ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.


కొండమల్లేపల్లి : జెడ్పీహెచ్ఎస్‌లో..


హాలియా : శ్రీశ్లోక స్కూల్‌లో..


తిరుమలగిరి(నాగార్జునసాగర్)లో..


దేవరరకొండ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..


పెద్దవూర : జెడ్పీహెచ్ఎస్‌లో..


నిడమనూరు : వ్యవసాయ మార్కెట్‌లో..


నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపల్ కార్యాలయంలో..


నాగార్జున సాగర్ : జెన్‌కో కార్యాలయం వద్ద..


డిండి : తహసీల్దార్ కార్యాలయంలో.


మిర్యాలగూడ అర్బన్ : సీపీఐ ఆధ్వర్యంలో..


త్రిపురారం : ఎంపీడీఓ కార్యాలయంలో..